# గేట్వే బైబిల్ అకాడమీ 25 మార్చ్ 2015

## క్రైస్తవ నాయకత్వం - దేవుని పిలుపును గుర్తించుట ఎలా? (రెండవ భాగం)

**పరిచయం**: 'దేవుని పిలుపును గుర్తించుట ఎలా?' అనే మొదటి భాగంలో 'SHAPE ' (ఆకారం) అనే కూర్పును పరిగణించి, ఏ విధంగా ఆత్మీయ వరాలు, హృదయం, సామర్ధ్యాలు, వ్యక్తిత్వం మరియు అనుభవం అనేవి కలిపి నీ జీవితం పై దేవుని పిలుపును గుర్తించుటకు సాధ్యమయ్యేలా సహాయపడుతాయో మనం నేర్చుకున్నాం. అన్నింటికంటే ప్రాముఖ్యంగా, యేసు తన పిలుపును ఎలా గుర్తించారు, అది ఎలా నిర్ధారించబడింది, శోధించబడింది, నేరవేర్చబడింది మరియు పరిచర్యను పంచుకోవడం గురించి నేర్చుకున్నాం.

### నిన్ను నడిపించేది ఎవరు, ఏమిటి?

దేవుని పిలుపు ఏమిటో అనేది ఆలోచించుకునే ముందు, 'దేవుని పిలుపే' నీ సేవకు ప్రాధమిక నడిపింపు అనేది తెలుసుకోవాలి. వాస్తవంగా, ఒక అడుగు వెనక్కి వేస్తే, నీ గుర్తింపు (నీవు ఎవరు) అనేది, నీవు పశ్చాతాపం పొంది మరియు యేసు ప్రభువునందు విశ్వాసం ఉంచడానికి పిలుచుకున్న దేవుని సత్యం, అనంతరం కృతజ్ఞతా భావంతో దేవుని సేవించడం అనే వాటిలోనే దాగి వుంది. “మీరు విశ్వాసముగలవారై యున్నారో లేదో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడి; మిమ్మును మీరే పరీక్షించుకొనుడి; మీరు భ్రష్టులు కానియెడల యేసుక్రీస్తు మీలో నున్నాడని మిమ్మును గూర్చి మీరే యెరుగరా?” - 2 కొరింథీయులకు 13:5. యేసు క్రీస్తులో నీవు "నూతన సృష్టి" మరియు దేవుడు నిన్ను అంగీకరించారు అనే అద్భుతమైన సత్యాలే నీ అసలైన గుర్తింపు. కాని దేవుడు కాకుండా మరెవరైనా లేక ఏదైనా నీ జీవితంలో లేక పరిచర్యలో నడిపించే కారణాలుగా మారే ప్రమాదం వుంది.

ఉదాహరణకు, నీవు పరిపూర్ణుడవు కావొచ్చు (Perfectionist ) 'పరిపూర్ణత' నిన్ను నడిపించే లక్ష్యం కావొచ్చు. అదే మీ ముఖ్య లక్ష్యం అయితే, యేసు వెంబడించే నీకు ఏమి సంభవిస్తుంది? దానికి జవాబు, అదంతా కేవలం విజయం సాధించుట గురించే. ఇంకో మాటల్లో చెప్పాలంటే, నీ గుర్తింపు నమ్మకంగా వుండటం మరియు ఫలించుట కాకుండా, నీవు ఏమి సాధించావు అనే దానిలోనే దాగి ఉంటుంది. అప్పుడు విశ్వాసం తో ముందుకు అడుగువేయడం అనే తెగింపు చేయలేవు, ఎందుకంటే 'పరిపూర్ణత్వం' అనే దానిలో ప్రతీ అంశం సాధిస్తేనే తప్ప ముందుకు అడుగువేయడం నీవు చేయలేవు గనుక.

దేవుడు అబ్రామును పిలుచుట గురించి చూద్దాం. (ఆదికాండం 12; హెబ్రీయులకు 11:8). అతనిలో కొన్ని అంశాలు అసంపూర్ణంగానే ఉన్నాయి. వాటిలో ప్రాముఖ్యమైనది ఏమిటంటే దేవుడు తనను ఎక్కడికి నడిపిస్తారో, ఆ గమ్యమేమిటో ఆయనకు తెలీదు. తన సౌకర్యవంతమైన గృహాన్ని, దేశాన్ని విడిచిపెట్టి, దేవుడు సరైన దశల్లోకి నడిపిస్తారు అనే నమ్మకం కలిగి, విశ్వాసంతో బయటకు అడుగువేసారు.

మరొక ఉదాహరణ, నీవు మనుష్యులను సంతోషపెట్టే వ్యక్తివి కావొచ్చు. కనుక యేసు ప్రభువును సేవించే వ్యక్తిగా ఉన్న నీకు, ఎప్పుడూ మనుష్యులను సంతోషపెట్టడం అనేదే నిన్ను నడిపించేది గా ఉంటుంది. నీ అభద్రతా భావం వల్ల, ఇతరులనుండి ఎల్లప్పుడూ నిశ్చయత పొందటం అనే దానిలో నీ గుర్తింపు దాగి వుంటే, ఇతరులను ఎప్పుడూ

సంతోషపెట్టడం అనే నిర్భంధనలోనే ఉంటావు. కాని నీవు యేసును వెంబడించడం కొన్నిసార్లు ఇతరులకు సంతోషం కలుగజేయదు. దానికి బదులుగా వారికి నిరాశ కలుగుతుంది.

చాలామంది అభిప్రాయంలో, ఈ రెండు, మరికొన్ని ఉదాహరణలు (గుర్తింపు, సంపద, హోదా) కూడా వారిని నడిపించేవిగా వుంటాయి. ఇది ఎలా మొదలవుతుంది అంటే 1. నేను ఫలానా పనులు సాధించాలి, ఎందుకంటే అందులోనే నా గుర్తింపు ఉంది. 2. కనుక నా గుర్తింపు, నేను ఏమి సాధించాను అనే దానిపై ఆధారపడి ఉంది (అది నాకు ఒక అర్థాన్ని, ఉద్దేశ్యాన్ని, విలువను కలిగిస్తుంది) 3. కనుక అంగీకారం, ప్రాముఖ్యతల, అవసరం పెరిగే కొద్దీ, నేను సాధించాల్సినవి పెరుగుతూ ఉంటాయి. 4. కాని అవి కేవలం ఎల్లప్పుడూ తాత్కాలికమైనవి మరియు బలహీనమైనవి. ఎక్కడైనా ఒక చోట పొరబాటు జరిగినప్పుడు, అంతరంగంలో నిరుత్సాహం మరియు అణగారిన స్థితి పొంది, దాని పర్యావసానంగా, తిరిగి మొదటికే చేరతాను. యేసుప్రభువు కాకుండా ఏది నీ అంతరంగంలో నిన్ను నడిపిస్తుందో ఆ అంశమే లేక వస్తువే నీ విగ్రహం. ఇదే మూల సమస్య.

**నీ హృదయంలోని విగ్రహాలను పరిశీలించుట**: ప్రతి ఒక్కరికి వారి హృదయ లోతుల్లో ఎన్నో మరుగైన విగ్రహాలు వుంటాయి. వాటిని గురించి పశ్చాతాపం పొంది వెళ్ళగొట్టడం చాల అవసరం. విగ్రహాలు ఉన్న స్థలంలో యేసు ప్రభువును ప్రతిష్ఠ చేయాలి. అపోస్తులుడైన పౌలు వ్రాస్తూ "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్త మైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి." రోమీయులకు 12:1-2

ప్రతీ క్రైస్తవుని ఆలోచనా విధానం ప్రకారం, యేసు ప్రభువులో నీవు అంగీకరింపబడ్డావు మరియు ప్రేమింపబడ్డావు అనే వాస్తవాన్ని గ్రహించడమే నీకు నిజమైన పరివర్తనను తెస్తుంది. నీకు నీవు నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. నిజానికి దేవుని అంగీకారాన్ని నీవు సంపాదించలేవు లేక పొందుటకు నీకు అర్హతలేదు. నీ హృదయంలోని విగ్రహాలను గుర్తుపట్టి, వాటినుండి (పశ్చాతాపంతో) వెనుదిరిగి, క్రీస్తునందు విశ్వాసం వుంచడం ద్వారానే, నీ నిజమైన గుర్తింపును (నీ అర్థం, ఉద్దేశ్యం, విలువ) స్వీకరించగలవు. అంతేకాకుండా, దేవుడు ఒక ప్రత్యేకమైన మరియు అపూర్వమైన విధానాల ద్వారా (అందరి క్రైస్తవులకు సంబంధించిన సాధారణమైన మార్గాల ద్వారా కూడా) ఆయన్ని సేవించుటకు నిన్ను పిలుచుకుంటాడు.

తన పిలుపును నీ జీవితంలో నెరవేర్చుటకు, దేవుడు నిన్ను సిద్ధపరుస్తాడు కూడా. మొట్టమొదట దేవుడు నిన్ను రక్షించి, నీ ఆకారం (SHAPE ) కోసం కావాల్సినవి అందజేస్తూ, ఆయన్ని సేవించుటకు నడిపిస్తాడు. దీని ద్వారా నీ గుర్తింపు గురించిన భావన నీలో లోతుగా పెరుగుతూ వుంటుంది (నీ అర్థం, ఉద్దేశ్యం, విలువ) 'ఇది దేవుని వరమే, గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.' (ఎఫెసీయులకు 2:8-10). కనుక నీ జీవితంలో ఆయన యొక్క అద్భుతమైన కృపనుబట్టి, ఆయన యెడల ప్రేమ గలిగి, విధేయతతో, నీ జీవితం ద్వారా దేవుణ్ణి సేవిస్తావు. ప్రతి క్రైస్తవుడు ఈ విధంగా ఉండాలి, గాని చాలామంది దీనికి వ్యతిరేకమైన తప్పుడు విధానంలో మొదలుబెడతారు.

దేవుడు నీవు ఎలాంటి వ్యక్తిగా ఉండాలని కోరుకుంటున్నారో, దాన్ని తెలుసుకోవడమే దేవుని పిలుపును గుర్తించడంలోని ముఖ్య ఉద్దేశ్యం. ఇది ఎల్లప్పుడూ దేవుని వాక్యంతో ఏకీభవిస్తూ, దేవుని మహిమ కొరకై, దేవుని సంఘాన్ని బలపరుచుటకు మరియు నీ ఆశీర్వాదం (సంతోషం) కొరకై ఉండాలి.

**ప్రతీ క్రైస్తవుడు తన పూర్తి సమయం క్రైస్తవ పరిచర్యలో ఉన్నవాడు**: ప్రతీ క్రైస్తవుడు, దేవుడు తనను దేనికి పిలిచారో లేక పిలుస్తున్నారో అనేది తెలుసుకోవడం చాల ప్రాముఖ్యం. 'దైవిక స్వభావం' అనే అంశంలో భాగంగా, ప్రతీ క్రైస్తవునికి ఉండవలసిన వైఖరి, నడవడిక మరియు ప్రవర్తన తదుపరి రెండూ వారాల్లో మనం తెలుసుకుంటాం. కాని ఒకో క్రైస్తవుడు ఒకో విధంగా సేవించడానికి మరియు అనేకమైన విధానాలలో పరిచర్యలు చేయడానికి దేవునిచే పిలువబడుతారు. కనుక దేవుని పిలుపు ప్రతీ ఒక్కరి జీవితంలో వైవిధ్యంగా ఉంటుంది.

**గేట్వే 'బిజినెస్ కార్డు' వెనుక ఈ విధంగా చెప్పబడుతుంది:**

'కాపరి: Mark Reasbeck '

'పరిచారికులు: మొత్తం సంఘం'

ప్రతీ క్రైస్తవుడు ఏదో విధంగా పరిచర్య చేయుటకు పిలువబడ్డవారే. నిజానికి, ప్రతీ ఒక్క క్రైస్తవుడు అన్ని సమయాల్లో క్రైస్తవ పరిచర్యలో ఉన్నవారు. పూర్తి సమయం క్రైస్తవ పరిచర్యలో ఉండుట అనే మాట వింటే, వేరే భావం చాలామందికి రావొచ్చు. క్రైస్తవ పనే జీవనాధారంగా కలిగివున్నవారే పూర్తి సమయం పరిచర్యలో వుంటారనే భావన కలుగుతుంది. లౌకిక ఉద్యోగాలు లేక కొంచెం సమయం చేసే ఉద్యోగాలు లేక స్వచ్ఛందంగా చేసే ఉద్యోగాల్లో దేవుని యెడల ఉన్న విశ్వాసాన్ని ఇతరులతో పంచడం మరియు జీవించడం సాధ్యం కావు అనుకోవడం సులభం. కాని అవి కూడా క్రైస్తవ పరిచర్యలో భాగాలే. ఈ లౌకిక ప్రపంచంలో పని చేస్తున్న క్రైస్తవ సంఘమే ఇంకా ఎక్కువగా క్రైస్తవ పరిచర్యలో ఉన్నట్లు. కనుక కాపరి లేక సువార్తికుడు లేక సన్యాసి మాత్రమే దేవుని కొరకు ప్రత్యేక పనిచేయడానికి పిలువబడ్డారు అనేది అబద్ధం. దైవికమైన మరియు లౌకికమైన ప్రపంచం అనే విభజన ఉండకూడదు. ప్రతీ క్రైస్తవునికి ఒక పరిచర్య ఉంది, దానిలో కొంతవరకు నాయకత్వం కూడా ఉండొచ్చు. గమనించండి, అపోస్తులుడైన పౌలు వ్రాస్తూ 'కృపావరములు నానావిధములుగా ఉన్నవి గాని ఆత్మ యొక్కడే. మరియు పరిచర్యలు నానావిధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు కలవు గాని అందరిలోను అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే. అయినను వీటినన్నిటిని ఆ ఆత్మ యొకడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచి యిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు.' 1 కొరింథీయులకు 12:4-6,11.

**సంస్మరణ**: మనం తిరిగి దేవుని పిలుపును గుర్తించుట గురించిన ఇతర మార్గదర్శకాలు చూద్దాం. ఎవరి సొంత సంస్మరణ వారు వ్రాసుకోవడం అనేది చాల సరదా మరియు ఆశక్తికరమైనది. నీవు దాని కోసం ఏమి వ్రాస్తావో, అదే నీకు దేనిలో దృఢమైన వాంఛ ఉందో తెలుపుతుంది. James Lawrence ఈ విధంగా వ్రాస్తూ "డైనమైట్ వ్యాపారం ద్వారా లక్షల కోట్లు సంపాదించే Alfred Noble అనే ఒక ప్రాముఖ్యమైన Swedish పారిశ్రామికవేత్త ఒక రోజు తన ఉదయపు ఆహారం తింటూ, వార్తా పత్రికను చూస్తూ, అందులో తన గురించి ఒక సంస్కరణ వ్యాసం వ్రాసి ఉండటం

చూసి ఆశ్చర్యానికిగురయ్యాడు. దానిని చదువుతూ, తన జీవిత సారాంశాన్ని గురించి చదివేసరికి తన ఆశ్చర్యం కాస్త ఒక దెబ్బలాగా మారింది. ఆర్థికంగా తాను ఎంత విజయం పొందినప్పటికీ, ఆ వ్యాసం తాను ఒక వ్యక్తిగా ఎంత స్వార్థపరుడో మరియు కఠినమైన వ్యక్తో అనే దాని గురించి మాట్లాడింది. తాను ఎలా మారిపోయాడో తెలుసుకొని, తన విదానాలన్నీ మార్చివేసినాడు. దాని ఫలితంగా, ప్రపంచ ప్రయోజనం కొరకు తన భారీ ఐశ్వర్యాన్ని ఇచ్చివేసి, నోబెల్ బహుమతులను ఏర్పాటు చేయడం మొదలుపెట్టాడు.

ఈ సంస్మరణలో స్పష్టమైన పొరపాటు ఉన్నప్పటికీ, దీని ప్రభావం Alfred Noble అనే వ్యక్తి జీవితాన్ని ఎలా మార్చివేసిందో చుశారా? నీ గురించి ఇతరులు ఎం చెప్పుకోవాలని నీవు అనుకుంటున్నావు??

**నిజమైన దేవుని పిలుపుకు, అంతర్గత మరియు బాహ్య కారకాలు**: 16వ శతాబ్దపు క్రైస్తవ సంస్కర్త John Calvin 'అంతరంగ రహస్య పిలుపు, ఆ పరిచారకునికి మాత్రమే తెలుసు' అంతేగాక 'ఆ పిలుపు సంఘం ద్వారా కలిగే బాహ్య పిలుపు కలయికతో ఉంటుంది' అని మాట్లాడారు.

దేవుని పిలుపును గుర్తించుట అనే అంశాన్ని ఇంకా దగ్గరగా వీక్షిస్తే, అంతరంగ మరియు బాహ్య అనే రెండు ప్రాముఖ్యమైన అంశాలు ఉన్నాయి. 'అందరి మంచికి సంబంధించిన' ఒక ప్రత్యేకమైన పరిచర్యలో కొనసాగేందుకు నీకు కోరిక మరియు నీ స్వంత అలానే సంఘం యొక్క గుర్తింపు ఏమైనా ఉన్నదా?

మొదటి అంశంపై కేంద్రీకరిస్తే, నీవు ఏమై ఉండాలి, ఏమి చేయాలి అనే దేవుని పిలుపును గురించి, నీలో ముందు దానికి సంభందించిన కోరిక ఉండాలి. దేవుడు నిన్ను దేనికి పిలుచుకుంటున్నారో గుర్తించినప్పుడు నీకు దాన్ని అంగీకరించుట ఒక పోరాటంగా ఉండొచ్చు. కాని చివరికి, దేవుని పిలుపుకు నీవు లోబడితే, అప్పుడు అవును ఇందులో కొనసాగాలి అనే కోరిక నీలో పుట్టొచ్చు. ఇంకో విధంగా నీవు చేయలేవు. ఇది అంతరంగానికి సంభందించింది. ఉదాహరణకు, అపోస్తులుడైన పౌలు, తిమోతి కి, ఒక కాపరికి ఉండవలసిన అర్హతలు గురించి వ్రాస్తూ, ఈ విధంగా ప్రారంభించి చెప్పెను 'ఎవడైనను అధ్యక్షపదవిని ఆశించినయెడల అట్టివాడు దొడ్డపనిని అపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది.' 1తిమోతికి 3:1. నీకా కోరిక ఉందా?

దేవుడు నీ కోరికను సూచించునట్టు తన వాక్యం ద్వారా పిలుచుకుంటారు లేక వాక్యం ద్వారా నీకు ఆ కోరిక పుట్టవచ్చు అని నేను నమ్ముతున్నాను. కాపరి పరిచర్యకు నా హృదయాన్ని సమర్పించుకొనుటకు దేవుడు నాలో కోరికను ఎలా పుట్టించారో నేను ఎప్పుడూ మరిచిపోలేను. దేవుడు అప్పటికే నన్ను ఒక భోధకునిగా పిలుచుకున్నప్పటికి, అది చేయాలనే కోరిక నాకెంతమాత్రం లేదు. (పిలుపుకు సంభందించిన శక్తివంతమైన నిర్ధారణ 1తిమోతికి 4:1-2 ద్వారా దేవుడు ఇచ్చినప్పటికీ). అయితే, ఒక ఉదయమున, యిర్మియా 1వ అధ్యాయంలో యిర్మియా జీవితంపై ఉన్న దేవుని పిలుపును గురించి చదువుతున్నప్పుడు, నా హృదయం అప్పటికప్పుడు మారిపోయి, నా అంతరంగంలో కాపరి పరిచర్యకి నా జీవితాన్ని సమర్పించుకోవాలనే కోరిక బలంగా పుట్టింది. అయినప్పటికీ మొదట భోదకునిగా నేను పిలువబడినప్పుడు, క్రైస్తవ సంఘం చేత పరీక్షింపబడిన తరువాతే కాపరి పరిచర్యలోనికి ప్రవేశించాను. ఇది పిలుపులోని రెండవ అంశం - బాహ్యమైనది. ఇంకో మాటల్లో చెప్పాలంటే, ఇతరులు నీ గురించి ఏం చెబుతున్నారు, ఏం

ఆలోచిస్తున్నారు? క్రైస్తవ నాయకత్వానికి, తిమోతి పిలువబడినప్పుడు 'అతడు లుస్త్రలోను ఈకొనియలోను ఉన్న సహోదరులవలన మంచిపేరు పొందినవాడు.' అపోస్తులుల కార్యములు 16:2. తుదకు ఇతర క్రైస్తవ నాయకులు తిమోతి పై చేతులు ఉంచి, ఆ పిలుపును నిర్ధారించారు (1తిమోతికి 4:14). నిశ్చయంగా, ఏ నాయకుడైన ఇతరుల పిలుపును గుర్తించి, నిర్ధారించుటకు ఒక గుర్తుగా చేతులుంచుతారు కాని, మరి వేరే కారణం కొరకు కాదు. ఇదే పద్ధతిని గేట్వే కూడా అనుసరిస్తుంది. ఉదా: గేట్వే మొదటి స్థాపింపబడినప్పుడు, Barnsley లో ఉన్న ఇతర సంఘ నాయకులు, గేట్వే సంఘ నాయకులు పై చేతులుంచి నిర్ధారించారు, అదే సమయంలో గేట్వే ప్రారంభించబడింది. గేట్వే సంఘంలోని ఇతర ఉదాహరణలు చూస్తే, CAP నిర్వాహకుడును నియమించుట, CAP Release పరిచారుకులు మరియు FoodBank నాయకులు. New Lodge లో రెండవ గేట్వే సంఘాన్ని ప్రారంభించినప్పుడు, Barnsley లోని ఇంకో ప్రాంతంలో సేవ జరిగించాల్సిన అవసరత కొంతమంది బాహ్యంగా గుర్తించడం మరియు దానిసే లక్ష్యంగా కలిగి ప్రారంభించడం జరిగింది.

బాహ్య అంశం కూడా చాల ముఖ్యమైనది. మనందరికీ వ్యక్తిగతంగా దేవుని పిలుపును గుర్తించడానికి కొంత మార్గదర్శకత్వం అవసరం. ఈ అంశానికి సంబందించి సామెతలులో చాల ఉన్నతమైన సలహాలు ఉన్నాయి.
**'నాయకులు లేని జనులు చెడిపోవుదురు ఆలోచనకర్తలు అనేకులుండుట రక్షణకరము'**. - సామెతలు 11:14
**'మూఢుని మార్గము వాని దృష్టికి సరియైనది జ్ఞానముగలవాడు ఆలోచన నంగీకరించును**.' - సామెతలు 12:15
**'గర్వమువలన జగడమే పుట్టును ఆలోచన వినువానికి జ్ఞానము కలుగును**.' - సామెతలు 13:10
**'ఆలోచన చెప్పువారు లేని చోట ఉద్దేశములు వ్యర్థ మగును ఆలోచన చెప్పువారు బహుమంది యున్నయెడల ఉద్దేశములు దృఢపడును**.' - సామెతలు 15:22

**ముగింపు**: ఒక వ్యక్తిని ఒక ప్రత్యేకమైన పరిచర్యకు నియమించుటకు ఒక మంచి వివరణ 'తన అంతరంగంలో ఉన్న దేవుని పిలుపును బాహ్యంగా ఇతరులచే నిర్ధారించబడటం'. ఈ 'రెండు పిలుపులు' ఏ వ్యక్తి అయితే పిలువబడ్డారో ఆ వ్యక్తి కి ఇవ్వబడ్డ వరాన్ని గుర్తించుటకు ఉపయోగపడుతాయి. ఇది చాల కీలకమైనది. దీనికి కొంతవరుకు ఆ వ్యక్తికి సామర్థ్యం లేక సమర్ధత ఉండాలి. అదే ఆ వ్యక్తిని దేవుడు పిలుచుకొని , సేవ కొరకు సిద్ధం చేసారు అని తెలుసుకోవడానికి ఒక సూచన లేక గురుతు. సహజంగా సంక్రమించిన (సామర్ధ్యాలు, వరాలు, తలాంతులు) మరియు సూచనలు, శిక్షణ ద్వారా సంపాదించిన, ఈ రెండూ, క్రైస్తవ నాయకత్వానికి సమపాళ్లల్లో అవసరం. వీటిని అభివృద్ధి చేసుకోవడం కూడా క్రైస్తవ నాయకత్వంలో భాగం. 'దైవిక స్వభావం' లేకపోతే వీటన్నింటికి అర్థం మరియు ఉపయోగం లేదు. కనుక దాని గురించి వచ్చే వారంలో చూద్దాం.

ఈలోగా, నీ జీవితంపై ఉన్న దేవుని పిలుపును గుర్తించావా? ఇతరులతో పంచుకో...